ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. GSLV- F 17 రాకెట్ ప్రయోగం భారత అంతరిక్ష రంగంలో పెరుగుతున్న సామర్థ్యాన్ని ప్రతిఫలిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. డిజిటల్ అరెస్ట్ మోసాలకు వ్యతిరేకంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) 'ఆపరేషన్ చక్ర-VI' కింద ఈరోజు దేశవ్యాప్తంగా దాడులు జరిపింది.

3. న్యాయాధికారుల పదవీ విరమణ వేయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచవలసిందిగా సుప్రీంకోర్టు ఏడు రాష్ట్రాలను ఆదేశించింది.

4. ఈరోజు జన్మాష్టమి సందర్భంగా మధుర, బృందావనంతో సహా దేశవ్యాప్తంగా ఘనంగా ఉత్సవాలు జరుపుకుంటున్నారు.

5. చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పురుషుల డబుల్స్ లో సాత్విక సైరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి సెమీ ఫినల్స్ కి చేరుకున్నారు.

---

GSLV-F17:

జీఎస్ఎల్వీ-ఎఫ్17 (GSLV-F17) ప్రయోగం విజయవంతం అయినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్రోను ప్రశంసించారు. జియోసింక్రోనస్ కక్ష్య నుండి మన దేశంలో మొట్టమొదటి ఇమేజింగ్ ఉపగ్రహమైన EOS-05ను మోసుకెళ్లిన ఈ రాకెట్ విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, ఈ విజయవంతమైన ప్రయోగం భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రత్యేక గుర్తింపునిచ్చే ప్రతిభను, ఆవిష్కరణలను, పెరుగుతున్న సామర్థ్యాలను ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనిని ఇస్రో సాధించిన అద్భుతమైన విజయంగా, దేశానికి గర్వకారణమైన క్షణంగా ఆయన అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లోని

శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈరోజు తెల్లవారుజామున ఈఓఎస్-05 (EOS-05) భూ పరిశీలన ఉపగ్రహాన్ని ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) విజయవంతంగా ప్రయోగించింది. ఈ మిషన్ భారతదేశ భూ పరిశీలన సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని, భూ పరిశీలన సేవలందించే విధానాన్ని మెరుగుపరుస్తుందని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ తెలిపారు. శ్రీహరికోట నుండి జీఎస్ఎల్వీ-ఎఫ్17 / ఈఓఎస్-05 మిషన్ విజయవంతంగా ప్రయోగం పట్ల ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు, ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. భారతదేశ అంతరిక్ష ప్రస్థానంలో ఇది ఒక అద్భుతమైన మైలురాయి అని ఆయన కొనియాడారు.

BYTE: NARAYANAN

NSD

**BRICS**

బ్రిక్స్ ప్రధాన న్యాయమూర్తుల సదస్సు న్యూ ఢిల్లీలో ప్రారంభమైంది. బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల నుండి ప్రధాన న్యాయమూర్తులు, సుప్రీంకోర్టుల అధ్యక్షులు, సీనియర్ న్యాయ ప్రముఖులు మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ వేదికలో భాగంగా భారతదేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్.. రష్యా, చైనా, యూఏఈ, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఉజ్బెకిస్తాన్ వంటి వివిధ దేశాల నుండి వచ్చిన న్యాయ ప్రతినిధి బృందాల అధిపతులతో ఈరోజు వరుస ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. దేశాల మధ్య న్యాయపరమైన సహకారాన్ని బలోపేతం చేయడం, న్యాయవ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం, వేగవంతమైన న్యాయ ప్రక్రియల ద్వారా ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడం, వివిధ దేశాల ఉత్తమ చట్టపరమైన పద్ధతులపై ఈ సమావేశాలలో చర్చలు జరిపారు.

NSD

**PM-SRCC:** న్యూఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్సీసీ) శతాబ్ది వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు పాల్గొననున్నారు.. ఢిల్లీ విశ్వవిద్యాలయ పరిధిలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ భారతదేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో ఒకటిగా, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రం, మేనేజ్‌మెంట్ రంగాలలో ప్రముఖ అభ్యాస కేంద్రంగా విరాజిల్లుతోంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత సర్ శ్రీరామ్ ద్వారా 1926లో స్థాపించబడిన ఈ కళాశాల, ఒక శతాబ్ద కాలంలో ఎంతోమంది పండితులు, నిపుణులు, పాలనాధికారులు, పారిశ్రామికవేత్తలు, విధానకర్తలు, దేశ నిర్మాణకర్తలను తీర్చిదిద్దింది. తరతరాలను తీర్చిదిద్దడంలో, సమాజం పునాదిని లోపేతం చేయడంలో ఉపాధ్యాయులు, విద్యావేత్తల అందించిన సేవలను దేశం గౌరవిస్తున్న తరుణంలో ఈ శతాబ్ది వేడుకలు ఉపాధ్యాయ దినోత్సవం రోజున జరుగుతుండటం విశేషం.

NSD

**MELONY**

ఇటలీ చరిత్రలో అత్యధిక కాలం పాటు నిరంతరం కొనసాగుతున్న ప్రభుత్వంగా రికార్డు సృష్టించిన ఆ దేశ ప్రధాని జార్జియా మెలోని.. తనకు అభినందనలు తెలిపిన అగ్రనేతకు కృతజ్ఞతలు తెలిపారు.ఎక్స్ (X) వేదికగా స్పందించిన మెలోని, భారతదేశం-ఇటలీ దేశాలు రెండు ఖండాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ, భారత్-మధ్యప్రాచ్య-యూరోప్ ఆర్థిక కారిడార్ (IMEC) అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యధిక కాలం పాటు నిరంతరం పదవిలో కొనసాగుతున్న ప్రధానిగా రికార్డు సృష్టించిన జార్జియా మెలోనికి అగ్రనేత శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

NSD

**NAIDU-BELGIAN PM:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు బెల్జియం దేశ ప్రధాని బార్ట్ డి వెవర్‌తో సమావేశమయ్యారు. పౌర విమానయాన రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై ఈ భేటీలో చర్చించారు. ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ, అత్యంత విలువైన ఫార్మాస్యూటికల్ రంగానికి అవసరమైన ఎయిర్ కార్గో, అధునాతన విమానయాన సంచార (అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ) రంగాలలో సహకారంపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు.

NSD

**CBI-DIGITAL ARREST:** డిజిటల్ అరెస్ట్ మోసాలకు వ్యతిరేకంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఈరోజు దేశవ్యాప్తంగా దాడులు జరిపింది. 'ఆపరేషన్ చక్ర-6' కింద చేపట్టిన విస్తృత తనిఖీలలో భాగంగా మూడు ప్రధాన కేసులలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు దర్యాప్తు సంస్థ వెల్లడించింది. దేశవ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్ నేరాలను అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకుంటున్న సీబీఐ, ఇరవై రాష్ట్రాలలో మొత్తం ఎనుబై తొమ్మిది ప్రాంతాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఖచ్చితమైన సమాచారం మేరకు ఈ ఆపరేషన్‌ను అత్యంత పకడ్బందీగా ప్లాన్ చేసినట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. ఈ మూడు వేర్వేరు కేసులలో మోసాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేశామని వెల్లడించింది. రాజస్థాన్‌కు చెందిన సైబర్ నేరగాడు ఏడు కోట్ల అరవై ఏడు లక్షల రూపాయలు, గుజరాత్‌కు చెందిన వ్యక్తి పంతొమ్మిది కోట్ల ఇరవై నాలుగు లక్షల రూపాయలు, అలాగే మరొక రాజస్థాన్ ఆధారిత నిందితుడు పదిహేను కోట్ల నలభై ఐదు లక్షల రూపాయల మేర ప్రజలను మోసం చేసినట్లు సీబీఐ గుర్తించింది. దేశవ్యాప్తంగా పౌరులకు తీవ్ర ముప్పుగా పరిణమించిన డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థీకృత నేరానికి

వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని దర్యాప్తు సంస్థ పునరుద్ఘాటించింది. అత్యున్నత కోర్టు కూడా ఈ నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

NSD

**SC- RETIREMENT AGE:** న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సును అరవై నుంచి అరవై రెండు సంవత్సరాలకు పెంచాలని ఏడు రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి  జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనాలతో కూడిన ధర్మాసనం ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, సిక్కిం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు తమ సర్వీస్ నిబంధనలను సవరించి పదవీ విరమణ వయస్సును అధికారికంగా అరవై రెండు సంవత్సరాలకు పెంచాలని ఆదేశించింది.

NSD

NEPAL

నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతంలో సంభవించిన పెను ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య వెయ్యి రెండు వందల ఎనభై రెండుకు చేరుకుంది. నేపాల్ పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, అత్యధికంగా చిత్వాన్ జిల్లాలో మూడు వందల యాభై తొమ్మిది మంది మరణించగా, తర్వాతి స్థానంలో నవల్‌పరసి ఈస్ట్ జిల్లాలో రెండు వందల పద్దెనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. కాఠ్మాండూలోని ఆసుపత్రులలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. మరోవైపు, వరద ప్రభావిత ప్రాంతాలలో కొనసాగుతున్న సహాయక చర్యలకు అండగా నిలిచేందుకు భారతదేశం మరో రెండు విమానాలలో సహాయక సామగ్రిని నేపాల్‌కు పంపింది.

NSD

**MAHA. GANESH IDOLS:** పర్యావరణ హితమైన శాడూ మట్టితో ఐదు వేల మూడు వందల నలభై ఎనిమిది మంది ఏకకాలంలో గణేశ విగ్రహాలను తయారు చేసి మహారాష్ట్రలోని జాల్నా జిల్లాలో అద్భుతమైన ప్రపంచ రికార్డు సృష్టింఆచారు. జాల్నాలోని జే.ఈ.ఎస్. కళాశాల మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు వేల ఇరవై ఆగస్టులో బెంగళూరులో మూడు వేల మూడు వందల ఎనిమిది మందితో నమోదైన మునుపటి రికార్డును ఈ బృహత్ ప్రయత్నం అధిగమించింది.

NSD

SRI KRISHNASHTAMI

శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కృష్ణాష్టమి (జన్మాష్టమి) వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పర్వదినం సందర్భంగా భక్తులు ఉపవాసాలు ఆచరించి, ప్రత్యేక పూజలు,

వేడుకలు నిర్వహిస్తూ ఆలయాలను దర్శించుకుంటున్నారు. శ్రీకృష్ణునికి ఎంతో ఇష్టమైన మిఠాయిలు, ఇతర ప్రత్యేక వంటకాలను తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. రోజంతా, అలాగే రాత్రి పొద్దుపోయే వరకు భక్తి గీతాలు ఆలపిస్తూ, నామస్మరణతో పూజలు సాగిస్తున్నారు. జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అగ్రనేత దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

NSD

## EVE. CHINA MASTERS

చైనాలోని షెంజెన్ వేదికగా జరుగుతున్న చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారతదేశ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి అద్భుత ప్రదర్శన కొనసాగించారు. ఈరోజు జరిగిన హోరాహోరీ క్వార్టర్ ఫైనల్ పోరులో డెన్మార్క్‌కు చెందిన కిమ్ ఆస్ట్రప్, ఆండర్స్ స్కారుప్ రాస్ముసెన్ జంటను 21-13, 16-21, 21-18 తేడాతో ఓడించి వరుసగా నాల్గవ సారి చైనా మాస్టర్స్ సెమీఫైనల్స్‌లోకి దూసుకెళ్లారు.

NSD

---

Prime Minister Narendra Modi has commended the successful launch of GSLV-F17 carrying EOS-05, India’s first-ever imaging satellite from Geosynchronous orbit. In a social media post, Mr Modi called the successful launch a reflection of the excellence, innovation and growing capabilities that define India’s space sector. He also termed it an outstanding achievement by ISRO and a proud moment for the nation.   The Indian Space Research Organisation has successfully launched the EOS-05 Earth observation satellite aboard the GSLV-F17 rocket from the Satish Dhawan Space Centre at Sriharikota in Andhra Pradesh early this morning. ISRO Chairman V. Narayanan said the mission will further strengthen India’s Earth observation capabilities and improve the delivery of Earth observation services. **[S/B-NARAYANAN-ISRO-33 SECS]** Vice-President C P Radhakrishnan has also congratulated scientists and engineers of ISRO on the successful launch of the GSLV-F17/EOS-05 mission from Sriharikota. He acalled it a remarkable achievement for India’s space programme.

**<><><>**

The three-day BRICS Chief Justices’ Forum has begun in New Delhi. The forum has brought together Chief Justices, Presidents of Supreme Courts and senior judicial leaders from BRICS Member States and Partner Countries. As part of the Forum, Chief Justice of India Justice Surya Kant today held a series of bilateral

meetings with heads of judicial delegations from various countries including, Russia, China, the UAE, South Africa, Iran and Uzbekistan. Discussions were held for strengthening of judicial cooperation among countries, technology advancement integration for increasing efficiency of judiciary, enhancing people-to-people ties through expeditious judicial processes and best legal practices of different countries..

**PM-SRCC:** Prime Minister Narendra Modi will participate in centenary celebrations of Shri Ram College of Commerce SRCC in New Delhi tomorrow. Mr Modi will also address the gathering on the occasion. Shri Ram College of Commerce, University of Delhi, is one of India's premier institutions of higher education and a distinguished centre of learning in the fields of Commerce, Economics and Management. Established in 1926 by eminent industrialist and philanthropist Sir Shri Ram, the College has, over the course of a century, nurtured generations of scholars, professionals, administrators, entrepreneurs, policymakers and nation-builders. The Centenary Celebrations coincide with Teachers' Day, making the occasion particularly significant as the nation honours the contribution of teachers and educators in shaping generations and strengthening the foundations of society.

**NAIDU-BELGIAN PM:** Union Civil Aviation Minister Ram Mohan Naidu today met Belgian Prime Minister Bart De Wever and discussed to further strengthen cooperation in the civil aviation sector. They discussed cooperation in sectors including direct air connectivity, air cargo for the high-value pharmaceutical sector and Advanced air mobility. In a social media post, the Minister said that there is tremendous potential to further deepen India-Belgium trade and investment ties with the conclusion of India-EU FTA negotiations.

**SC- RETIREMENT AGE:** The Supreme Court has directed seven states to raise retirement age of judicial officers from 60 to 62 years. A Bench comprising Chief Justice of India Surya Kant and Justice Joymalya Bagchi and Justice V Mohana, directed Chhattisgarh, Karnataka, Madhya Pradesh, Maharashtra, Sikkim, Tamil Nadu and West Bengal state to amend their respective service rules to formally enhance the retirement age to 62 years.

The death toll from the devastating Nepal-Tibet flash floods has reached 1,282. According to Nepal Police, the highest number of fatalities have been reported in Chitwan at 359, followed by Nawalparasi East with 218. Two additional deaths occurred while victims were undergoing treatment at hospitals in Kathmandu. Meanwhile, India has sent two more aircraft with relief material to Nepal to support ongoing relief and rescue efforts in flood-affected areas. The External

Affairs Ministry said, both C-130J aircraft carrying 21.5 tonnes of humanitarian assistance landed in Kathmandu. The relief material was handed over to Minister for Science, Technology and Innovation, Mahabir Pun.

**<><><>**

**MAHA. GANESH IDOLS:** Jalna district has achieved a remarkable world record by bringing together 5,348 people to simultaneously create Ganesh idols using eco-friendly Shadu clay. The record-breaking initiative was held at the J.E.S. College ground in Jalna.The achievement surpassed the previous record of 3,308 participants, set in Bengaluru in August 2022.

The festival of Janmashtami, marking the birth of Lord Krishna is being observed across the country with religious fervour today. On the occasion, devotees observe fast, perform ceremonies and visit temples. Sweets and other foods associated with Krishna are prepared and offered to Lord Krishna. Devotional songs and chanting is performed through the day and often late into the night. President Droupadi Murmu and Prime Minister Narendra Modi have extended their greetings on the occasion of Janmashtami.

**CBI-DIGITAL ARREST:** The Central Bureau of Investigation (CBI) today conducted a nationwide crackdown in three major cases of Digital Arrest, and detained three people under operation Chakra-VI. Taking strong action against the menace of digital arrest with its ever-rising cases across the country, the Investigation Agency coordinated searches in 89 locations across 20 states in the country. The agency informed the operation was meticulously planned following leads and led to the arrest of three persons in three different cases of digital arrest. The agency noted that the scammer from Rajasthan defrauded 7.67 Crore Rupees, one from Gujarat defrauded 19.24 Crore rupees and Rajasthan based scammer defrauded 15.45 Crore rupees. The agency also expressed its commitment to fight against the organized crime of Digital Arrest, a menace underscored by the apex court, a grave threat to the citizens across the country.

**EVE. CHINA MASTERS**

At the China Masters badminton, Indian men's doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty entered their fourth-straight China Masters semifinal after beating Denmark's Kim Astrup and Anders Skaarup Rasmussen 21-13, 16-21, 21-18 in Shenzhen this evening.

The Indian pair defeated France's Toma Junior Popov and Christo Popov 21-17, 22-24, 21-9, last night, to make it to the quarterfinal. In men's singles Kidambi Srikanth's campaign at the China Masters, ended after losing 16-21, 16-21 to Lee Cheuk Yiu of Hong Kong in the quarterfinals in Shenzhen today.

Earlier, India's women's singles campaign came to an end yesterday after Tanvi Sharma lost 21-17, 18-21, 21-16 against Japan's Tomoka Miyazaki.

**<><><>**